## ఇందిర ప్రభ పథకము

ప్రభుత్వం పేదలకు కేటాయించిన భూములు చాలా వరకు అనేక కారణాల వలన నిరుపయోగంగా ఉన్నాయి. రైతుల వద్ద ఆ భూములను సాగు యోగ్యం చేయడానికి అవసరమైన నిధులు లేకపోవడం వలన వారు భూమి ఉన్నప్పటికి కూలీలుగానే ఉండవలసి వస్తున్నది. గతంలో యస్.సి. కార్పొరేషన్, వాటర్‌షెడ్ తదితర ఏజెన్సీల ద్వారా భూముల అభివృద్ధి కోసం కొంత మేర ప్రయత్నం జరిగినప్పటికీ అవి సమగ్రంగా లేకపోవడంతో ఈ భూములు పూర్తిగా అభివృద్ధి చెందలేదు. అందువలన ప్రభుత్వం నాబార్డు ఆర్థిక సహకారంతో రూ. 499 కోట్లతో **ఇందిర ప్రభ** అనే పేరుతో సమగ్ర భూమి అభివృద్ధి పథకం చేపట్టినది.

ఈ పథకం ద్వారా జిల్లాలో....

★ 17207.00 ఎకరాలు అభివృద్ధి చేయబడతాయి.

★ 14288 కుటుంబాలకు లబ్ధిచేకూరుతుంది.

★ లబ్ధిదారులలో 8880 ఎస్సీ, 1340ఎస్టీ, 3422 బి.సి.లు, 646 ఇతరులు ఉన్నారు.

★ ఆర్.ఐ.డి.ఎఫ్.- 9 ద్వారా రూ. 11.00 కోట్లు, ఆర్.ఐ.డి.ఎఫ్.-10 ద్వారా రూ.5.56 కోట్లు, మొత్తం రూ. 17.56 కోట్లు కేటాయించడం జరిగినది.

★ లబ్ధిదారులే ఈ పనులను చేపట్టవలసి ఉంటుంది.

ఈ పథకంలో భాగంగా భూమి అభివృద్ధికి అవసరమైన....

1) చెట్లు, పొదలు తొలగించుట, భూమి చదును చేయుట.
2) భూసార పరిరక్షణకు అవసరమైన పనులు.
3) నేలలో తేమ సంరక్షించుటకు అవసరమైన పనులు.
4) నీటి వసతి (బోర్లు, కాలువలు, లిఫ్ట్ ఇరిగేషన్ తదితరములు) కల్పించుట (ఆర్.ఐ.డి.ఎఫ్.-10లో మాత్రమే)
5) జీవనోపాధులు మెరుగు పరచుటకు జీవాలు, పశు సంపద అభివృద్ధి చేయుట.
6) మెట్ట పంటలు, ఉద్యాన పంటలు, బయోడీజిల్ మొక్కలు అభివృద్ధి చేయుట.

★ ఎంపిక చేసిన బ్లాకులలో బ్లాకుకు ఇద్దరు చొప్పున పారా వర్కర్లను ఎంపికచేసి వారికి శిక్షణ ఇచ్చి సాంకేతిక సలహాలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

★ మండలానికి ఒక టెక్నికల్ అసిస్టెంట్‌ని నియమించడమైనది. వారిద్వారా సంబంధిత బ్లాకులలో పనులు నిర్వహించబడుచున్నవి.

★ గ్రామ మహిళా సంఘాలకు, లబ్ధిదారుల సంఘాలకు అవసరమైన శిక్షణ ఇప్పించడం. మూడు సం.రాల కాల వ్యవధిలో ఈ పథకము పూర్తి చేయవలసి ఉంటుంది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## ఇందిర ప్రభ - ప్రగతి నివేదిక

| | | | |
|---|---|---|---|
| ★ | చేపట్టబడిన మండలాలు | : | 59 |
| ★ | బ్లాకుల యొక్క సంఖ్య | : | 316 |
| ★ | ఎంపిక చేయబడిన భూమి విస్తీర్ణము | : | 17207.00 ఎకరాలు |
| ★ | లబ్దిదారులు | : | 14,288 మంది |
| | 1) ఎస్సీలు | : | 8880 |
| | 2) ఎస్టీలు | : | 1340 |
| | 3) బీసీలు | : | 3422 |
| | 4) ఇతరులు | : | 646 |
| ★ | అభివృద్ధి చేసిన భూమి | : | 12480.00 ఎకరాలు |
| ★ | విడుదల చేసిన నిధులు | : | రూ. 1185.80 లక్షలు |
| ★ | ఖర్చుయిన నిధులు | : | రూ. 1053.25 లక్షలు |
| ★ | పండ్ల తోటలు | : | 187.00 ఎకరాలు |



PDF created with pdfFactory trial version www.pdffactory.com